క్లుప్తంగా

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ వాహిని

మల్లాపూర్: సీజనల్ వ్యాధులు, విషజ్వరాలు ప్రబలకుండా గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్, మండల వైద్యాధికారి డాక్టర్ వాహిని అన్నారు. మండలంలోని సిరిపూర్‌లో బుధవారం నిర్వహించిన వైద్యశిబిరంలో గ్రామస్తులకు వైద్యపరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఆరోగ్య సూత్రాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సీహెచ్‌వో రామ్మోహన్, హెచ్ఈవో వేణురావు, హెల్త్ సూపర్‌వైజర్ ప్రభావతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



మొక్కలు నాటుతున్న డీఈ రాజిరెడ్డి

రాయికల్: పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని ట్రాన్స్‌కో డీఈ రాజిరెడ్డి అన్నారు. మండలంలోని వీరాపూర్‌లో లైన్ ఇన్‌స్పెక్టర్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవంలో బుధవారం పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డీఈ రాజిరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని, దీంతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండుతాయన్నారు. కార్యక్రమంలో రూరల్ ఏడీఈ హరీశ్, రాయికల్ ఏఈ అర్జున్, లైన్‌మెన్ గంగారెడ్డి, అసిస్టెంట్ లైన్‌మెన్ నారాయణ, జూనియర్ లైన్‌మెన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉచిత చేప పిల్లల పంపిణీ చేపట్టాలి

గొల్లపల్లి: ప్రభుత్వం ఉచిత చేప పిల్లలను వెంటనే పంపిణీ చేయాలని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు కోమల్ల జలందర్ అన్నారు. గొల్లపెల్లిలో బుధవారం ముదిరాజ్ సంక్షేమ సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ జూలై మాసంలో వేయాల్సిన చేప పిల్లలు ఇంకా వేయలేదని, కొత్త ప్రభుత్వం పై ఎన్నో ఆశలు పెట్టుకున్న ముదిరాజులను ప్రభుత్వం ఆదుకోకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఐతరవేని మల్లయ్య, ఐతరవేని ఆశలు, కోమల్ల రాజయ్య, బసవేని రమేశ్, చంద్రయ్య, తిరుపతి, వెంకయ్య, గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

మేడిపల్లి: మండలంలోని కట్లకుంట గ్రామానికి చెందిన జాల మల్లయ్య, జాల దివ్యకు సీఎం సహాయనిధి చెక్కులు మంజూరు కాగా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి బుధవారం లబ్ధిదారులకు చెక్కులను అందించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజ్, గ్రామ శాఖ అధ్యక్షుడుగడ్డం జలందర్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



బుగ్గారంలో లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

బుగ్గారం: ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా నేరుగా తనని కలవచ్చని, మండలంలోని ప్రతీ సమస్యను పరిష్కరించడానికి తాను కృషి చేస్తానని ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని పోచమ్మ ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన సీఎంఆర్ ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ చెక్కులు వస్తాయని, ఈ విడతలో రాని వారికి తదుపరి విడతలో వస్తాయని హామీ ఇచ్చారు. ప్రతీ పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చూడడమే తన ధ్యేయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు వేముల సుభాష్, నాయకులు బాదినేని రాజేందర్, నర్సాగౌడ్,బత్తుల తిరుపతి,జక్కుల శ్రీనివాస్,సురేందర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



మల్యాల: మండలంలోని తాటిపల్లిలో పారిశుద్ధ్య నిర్వహణపై పర్యవేక్షణ కొరవడడంతో ఎక్కడి చెత్త కుప్పలు అక్కడే ఉంటున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలుగు రోజులుగా చెత్త సేకరించే వాహనం మూలనపడేయడంతో మురికాలువల్లో నుంచి తీసిన చెత్త ఎక్కడికక్కడే పేరుకుపోయిందని, అధికారులు స్పందించి వీధుల్లోని చెత్తను తరలించే విధంగా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి:
ప్రవీణ్, ఎంపీవో, మల్యాల ఫోన్ నంబర్: 8187063714

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346639

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా

- ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల: అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. బుధవారం పొన్నాల గార్డెన్స్‌లో జగిత్యాల పట్టణం, అర్బన్ మండలాల్లోని 243 మంది లబ్ధిదారులకు రూ.80.52 లక్షల విలువ గల సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 4520 డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం చేపట్టామని, రూ.14.14 కోట్లతో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, వైస్ చైర్మన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

ప్రతీ భారతీయుడు తమ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. హర్‌ఘర్ తిరంగాలో భాగంగా అధికారులు ఎమ్మెల్యేకు జాతీయ జెండాను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశ ఐక్యతను, దేశభక్తిని చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, జగిత్యాల పోస్ట్‌మాస్టర్ హన్మండ్లు పాల్గొన్నారు.

శ్మశాన వాటికలో సౌకర్యాలు కల్పించాలి

పట్టణంలోని కండ్లపల్లి రోడ్ ఎడ్లబొమ్మ సమీపంలోని శ్మశాన వాటికలో సౌకర్యాలు కల్పించాలని, మౌలిక వసతుల ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు 16వ వార్డు ప్రజలు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రాజేశ్ పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కులు అందజేత

కోరుట్లటౌన్: పట్టణంలోని వివిధ వార్డులకు చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బుధవారం లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేశారు. పట్టణంలో 41 మంది లబ్ధిదారులకు రూ.5.36 లక్షలు మంజూరయ్యాయి. ఈ క్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు ఎమ్మెల్యే సంజయ్ స్వయంగా చెక్కు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలకు ఎన్ఆర్ఐ చేయూత

మల్లాపూర్: మండలంలోని వేంపల్లి ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ లింగాల గణేశ్ చేయూతనిచ్చారు. బుధవారం ఆ పాఠశాలకు తన తండ్రి లింగాల నారాయణ జ్ఞాపకార్థం రూ.20 వేల విలువ గల కంప్యూటర్లను తల్లి గంగమ్మ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యనందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు విరాళాలు అందించాలని కోరారు. కంప్యూటర్లను అందించిన ఎన్ఆర్ఐ లింగాల గణేశ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో కల్లెడ గంగాధర్, వేముల రాజశేఖర్‌గౌడ్, వెల్మల సురేందర్, అరెల్లి మినయ్య తదితరులు పాల్గొన్నారు.

హైస్కూల్‌కు ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ వితరణ

మల్లాపూర్: మండలంలోని సిరిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం గ్రామ మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి ప్యూరిఫైడ్ వాటర్ విరాళంగా అందించిన ప్యూరిఫైడ్ వాటర్ మిషన్‌ను సోమవారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎలాల జలపతిరెడ్డి, నల్ల రాజన్న, గడ్డం శ్రీధర్‌రెడ్డి, నల్ల శ్రీనివాస్, సోమ నాగార్జున్‌రెడ్డి, కోట సత్యం, పెంట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరామర్శ



విద్యార్థులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే, వసంత

జగిత్యాల: గొల్లపల్లి మహాత్మజ్యోతిబాపూలే బాలికల హాస్టల్‌లో అస్వస్థతకు గురై జిల్లా కేంద్రంలోని మాత శిశు ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న బాలికలను బుధవారం కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్, మాజీ జెడ్పీచైర్‌పర్సన్ దావ వసంత పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఎమ్మెల్సీ పరామర్శ

రాయికల్: మండలంలోని కొత్తపేటలో కాంగ్రెస్ నాయకుడు రాజ్‌కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, బాధిత కుటుంబ సభ్యులను బుధవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట నాయకులు గోపి రాజిరెడ్డి, చింతలపల్లి గంగారెడ్డి, మహేందర్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి ఉన్నారు.

ఆర్యవైశ్య సంఘ భవనం ప్రారంభం



జగిత్యాలటౌన్: పట్టణంలోని రాబజారులో నూతనంగా నిర్మించిన ఆర్య వైశ్య సంఘ భవనాన్ని బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిలతో కలిసి ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రారంభించారు. కార్యక్రమంలో బల్దియా చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, వైస్ చైర్మెన్ గోలి శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ బొడ్ల జగదీష్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మంచాల కృష్ణ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా భోగ శ్రావణి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణరావు, బీజేపీ నాయకులు పాత శ్రీనివాస్ వైశ్య సంఘం ప్రతినిధులు పబ్బ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన చైర్‌పర్సన్

జగిత్యాల: జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి బుధవారం జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొకే అందించి అభినందనలు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

- **కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ధర్నా**

రాయికల్: మండలంలోని కైరిగూడెం పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు బుధవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. గ్రామానికి చెందిన సీపెల్లి భీంరెడ్డి వద్ద నుంచి గ్రామకార్యదర్శి ఇంటి నంబరు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయిస్తానని రూ.30 వేలు తీసుకుని న్యాయం చేయలేదని, దీనికి నిరసనగా కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో చిరంజీవికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సంబంధిత కార్యదర్శికి మెమో జారీ చేశామని తెలిపారు.

- **శ్రీసీతారాముల విగ్రహ ప్రతిష్ఠాపన**

కథలాపూర్: మండలకేంద్రంలో శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. ఉదయం వేళ విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. ధ్వజస్తంభం ప్రతిష్ఠించారు. అనంతరం సీతా రాముల కల్యాణం భక్తజన సందడిలో నిర్వహించారు. భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేశారు. ఈ ఉత్సవాల్లో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, మాజీ జెడ్పీటీసీ నాగం భూమయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ నాగేశ్వర్‌రావు, మాజీ సర్పంచ్ కంటె నీరజ, బీజేపీ మండలాధ్యక్షుడు కంటె సత్యనారాయణ, ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

- **కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా రాజేశ్**

ధర్మపురి: కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షుడిగా ధర్మపురికి చెందిన చీపిరిశెట్టి రాజేశ్ నియమించినట్లు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం నియామక పత్రాన్ని విప్ చేతుల మీదుగా అందజేశారు. రాజేశ్ ఎన్నిక పట్ల కాంగ్రెస్ నాయకులు, పట్టణ వాసులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎస్ దినేశ్, వేముల రాజేశ్, సింహరాజు ప్రసాద్, సుముఖ్ తదితరులు పాల్గొన్నారు.

- **మెట్‌పల్లి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా వెంకయ్య**

మెట్‌పల్లి: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎఫ్ఏసీ ప్రిన్సిపాల్‌గా వెంకయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల అభివృద్ధికి, మెరుగైన ఫలితాల సాధన కోసం సమష్టిగా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

- **విద్యార్థులకు షూస్,సాక్స్ పంపిణీ**

జగిత్యాల: టీఆర్‌నగర్‌లోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కౌన్సిలర్ దేవేందర్‌నాయక్ షూస్, సాక్స్ పంపిణీ చేశారు. టీఆర్‌నగర్ తెలుగు మీడియం పాఠశాలలో చదువుతున్న 150 మంది విద్యార్థులకు ఆ వార్డు కౌన్సిలర్ సుమారు రూ.45 వేల విలువ గల స్కూల్‌షూస్, సాక్స్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అడ్లగట్ట గంగాధర్, ఉపాధ్యాయులు రామకృష్ణ, కుమారస్వామి, శ్రీనివాస్, లలితరాణి పాల్గొన్నారు.

- **విద్యార్థులకు టై,బెల్ట్, ఐడీ కార్డుల పంపిణీ**

ఇబ్రహీంపట్నం: మండలంలోని వర్షకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 200 మంది విద్యార్థులకు మాజీ ఎంపీటీసీ పానకంటి వెంకట్ రూ. 30వేల విలువ గల టైం, బెల్ట్, ఐడెంటీ కార్డులను బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాజేందర్, భాస్కర్, ఆవుల లావణ్య, మీర గంగాధర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

- **రెండేళ్లుగా నిత్య జనగణమన**

మల్యాల: తన తండ్రి స్మారకార్థంగా మల్యాలకు చెందిన ఉపాధ్యాయుడు బులుసు సుబ్బారావు సహకారంతో మండల కేంద్రంలో నిత్య జనగణమన ప్రారంభమైంది. సుబ్బారావు తన తండ్రి బులుసు కామేశ్వర్‌రావు జ్ఞాపకార్థంగా వేద శాస్త్రం ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామంలో నిత్యం జనగణమన గీతం ఆలపించేందుకు అవసరమైన సామగ్రి సమకూర్చేందుకు అప్పటి సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్‌కు రూ.1 లక్ష విరాళం అందజేశారు. 2022 ఆగస్టు 15 నుంచి మండల కేంద్రంలో ప్రతి నిత్యం ఉదయం 9 గంటలకు జనగణమన ఆలపిస్తున్నారు.

- **ఓపెన్ స్కూళ్లను సద్వినియోగం చేసుకోవాలి**

మల్లాపూర్:ఓపెన్ సూళ్లు, కాలేజీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి జిల్లా ఓపెన్ స్కూల్ సొసైటీ కో-ఆర్డినేటర్ చల్వాజీ నాగేశ్వర్‌రావు, ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ పిన్నంశెట్టి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల, కళాశాలలకు రెగ్యులర్‌గా వెళ్లి చదువుకోలేని వారి కోసం ప్రభుత్వం ఓపెన్ స్కూళ్లని, పదో తరగతి పూర్తయిన, ఇంటర్ ఫెయిలైన 15 ఏళ్లు నిండిన వారి కోసం ఓపెన్ ఇంటర్ అవకాశం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. సెప్టెంబర్ 10 లోగా విద్యార్థులు ఓపెన్ స్కూల్, కళాశాలలో అడ్మిషన్లు తీసుకోవాలని కోరారు.

- **17న వేంకటేశ్వర స్వామి హుండీ లెక్కింపు**

కోరుట్ల రూరల్: మండలంలోని వేంకటాపూర్ గుట్టపై గల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ హుండీ ఈ నెల 17 న లెక్కించనున్నట్లు ఆలయ ఈవో విక్రం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

- **విద్యార్థులకు క్రీడా పోటీలు**

జగిత్యాల: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారి కార్యాలయంలో విద్యార్థులకు వ్యాసరచన, క్రీడలు పలు అంశాలపై పోటీలు నిర్వహించారు. అత్యంత ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, విశ్వనాథం, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

- **దేశ విభజనతో దేశానికి చాలా నష్టం**

మెట్‌పల్లి: పట్టణంలోని నరేందర్‌రెడ్డి గార్డెన్‌లో బుధవారం విభజన గాయాల సార్మక దినోత్సవంను నిర్వహించారు. దీనికి ఎంపీ అర్వింద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు విభజన వల్ల దేశానికి జరిగిన నష్టంపై ఉపన్యాసం ఇచ్చారు. అనంతరం వారిని ఎంపీ చేతుల మీదుగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పైడిపెల్లి సత్యనారాయణ, నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్, పట్టణాధ్యక్షులు బొడ్ల రమేశ్ పాల్గొన్నారు.

- **ఎల్‌వోసీ మంజూరు**

కథలాపూర్: మండలంలోని తుర్తి గ్రామానికి జాపనడ్పి మల్లేశంకు వైద్యం కోసం రూ. 1.25 లక్షల ఎల్‌వోసీని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంజూరు చేయించినట్లు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు బుధవారం తెలిపారు. మల్లేశం కాలుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ నిమ్స్‌లో చికిత్సపొందుతున్నాడు. వైద్య ఖర్చుల కోసం ప్రభుత్వ విప్ ఎల్‌వోసీ మంజూరు చేయించారని, ఈ సందర్భంగా ఆయనకు కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

మత్తడివాడలో వైద్య శిబిరం

సాక్షి స్పందన

రాయికల్: పట్టణంలోని 6వ వార్డులోని మత్తడివాడలో మెడికల్ ఆఫీసర్ సతీశ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. బుధవారం 'సాక్షి' పేపర్‌లో'మంచం పట్టిన మత్తడివాడ' శీర్షికన ప్రచురితమైన కథనానికి మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్, వైద్యాధికారులు స్పందించారు. కమిషనర్ 6వ వార్డులో పారిశుద్ధ్య పనులు చేపట్టగా, మెడికల్ ఆఫీసర్ సతీశ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ×సాక్షి¯కి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ సమీర్, సీహెచ్‌వో ప్రమీల, హెచ్ఈవో సాగర్‌రావు, సూపర్‌వైజర్లు శ్రీనివాస్, ఉమారాణి పాల్గొన్నారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

మెట్‌పల్లి: క్రీడలు వ్యక్తుల మధ్య స్నేహభావాన్ని పెంపొందిస్తాయని సీనియర్ సివిల్ కోర్టు మెజిస్ట్రేట్ ప్రసాద్ అన్నారు. పట్టణంలోని మినీ స్టేడియంలో బుధవారం మెజిస్రేట్, న్యాయవాదుల జట్ల మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ బ్యాటింగ్ చేసి పోటీలు ప్రారంభించారు. పోటీల్లో మెజిస్ట్రేట్ జట్టు విజేతగా నిలిచింది. కార్యక్రమంలో మున్సిఫ్ కోర్టు మెజిస్ట్రేట్ అరుణ్‌కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి తదితరులున్నారు.

ఆవులను తీసుకెళ్లకుంటే గోశాలలకు తరలిస్తాం

ధర్మపురి: రోడ్లపై తిరుగుతున్న ఆవులతో పట్టణ ప్రజలు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, యజమానులు వారి ఆవులను తీసుకెళ్లకుంటే గోశాలలకు తరలిస్తామని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. పశువుల వల్ల కలిగే ఇబ్బందుల గూర్చి కమిషనర్‌ను సాక్షి వివరణ కోరగా పశువులను తీసుకెళ్లాలని యజమానులకు నోటీసులు జారీ చేశామని తెలిపారు. వారం రోజుల లోపు పోలీస్ స్టేషన్లో సీఐ ఆధ్వర్యంలో యజమానులకు అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని, సమావేశం అనంతరం 2,3 రోజుల్లో ఎవరికి ఎలాంటి సమాచారం లేకుండా పశువులను గోశాలలకు తరలిస్తామని పేర్కొన్నారు. పట్టణంలో వందకు పైగా ఆవులు, ఎద్దులు ఉన్నాయని వాటి వల్ల నిత్యం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

'హర్‌ఘర్ తిరంగా' ర్యాలీలు

జగిత్యాలటౌన్: హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బుధవారం బీజేపీ రాష్ట్ర నాయకుడు ముదుగంటి రవీందర్‌రెడ్డి నేతృత్వంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. మువ్వన్నెల జెండాలతో జగిత్యాల టౌన్ హాలు నుంచి రాంబజార్ మీదుగా టవర్ సర్కిల్ వరకు భారీ బైక్ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండా గర్వంగా ఆవిష్కరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఏసీఎస్ రాజు, సీపెల్లి రవీందర్, లింగంపేట శ్రీనివాస్, ఆంకారి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ముత్యంపేటలో..

మల్లాపూర్: మండలంలోని ముత్యంపేటలో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ చేపట్టారు. ప్రధాని ఆదేశాల మేరకు దేశ వ్యాప్తంగా ప్రజలందరూ జాతీయ జెండాను ప్రదర్శిస్తూ దేశ వారసత్వాన్ని చాటి చెప్పాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్యాల: దేశ స్వాతంత్ర్య దినోత్సవాలను పురస్కరించుకుని బుధవారం మల్యాల మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో జాతీయ జెండాలను పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

'మహిళా శక్తి' లబ్ధిదారులకు శిక్షణ

కథలాపూర్: మండలకేంద్రంలో 'మహిళా శక్తి' పథకం లబ్ధిదారులకు బుధవారం సెర్ప్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. పెరటి కోళ్ల పెంపకం, పాడి పశువుల యూనిట్లు ఎంపికైన లబ్ధిదారులకు అధికారులు అవగాహన కల్పించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎం నరహరి, పశువైద్యాధికారులు శ్రీనివాస్, దివ్యశ్రీ, సీసీలు అంజయ్య, విజయనిర్మల, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా శక్తితో మహిళల ఆర్థికాభివృద్ధి

గొల్లపల్లి: మహిళా శక్తితో మహిళల ఆర్థికాభివృద్ధి సాధ్యమని డీపీఎం వెంకటేశ్ అన్నారు. మండలంలోని ఐకేపీ ఆధ్వర్యంలో బుధవారం మహిళలకు పాడి, పెరటి కోళ్లు, మహిళ శక్తి వంటి పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడానికి పథకం ప్రవేశపెట్టిందని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం త్రివేణి, పశువైద్యాధికారి రవీందర్ పాల్గొన్నారు.